# నేడు తలకొండపల్లిలో ఉప్పల ఆశ్రమ పాఠశాల ప్రారంభోత్సవం

**అనాథ బాలికలు సద్వినియోగం చేసుకోవాలి దారమోని గణేష్**

అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)

నేడు తలకొండపల్లి మండల కేంద్రంలో రాష్ట్ర మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్, ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ 10 కోట్ల రూపాయల తన సొంత డబ్బులతో నిరుపేదలైనటువంటి అమ్మాయిల చదువు కోసం మరియు తల్లిదండ్రులు లేని లేదా తల్లి లేదా తండ్రి లేని ఆడబిడ్డ చదువు కోసం 6వ తరగతి నుండి ఇంటర్ వరకు పూర్తి వసతితో కూడిన నాణ్యమైన ఉచిత విద్యను అందించడం కోసం ఆశ్రమ పాఠశాల మరియు ఆశ్రమ కళాశాలను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ ఆశ్రమ పాఠశాల నేడు ప్రారంభోత్సవం చేయడం జరుగుతుంది ఈ విద్యా సంవత్సరం నుండి అడ్మిషన్లు ప్రారంభించి నిరుపేద విద్యార్థులకు విద్యను చేరువచేసి ఉన్నతమైన స్థానంలో నిలపాలని ,విద్య ద్వారానే సమసమాజ స్థాపన జరుగుతుందని విద్య ధారణ వ్యక్తిత్వ



వికాసం అభివృద్ధి చెందుతుందని ఆశయంతో ఉప్పల వెంకటేష్ నిర్మించినటువంటి ఉప్పల ఆశ్రమ పాఠశాలకు మరియు కళాశాలకు కల్వకుర్తి నియోజకవర్గ విద్యార్థినులు మరియు పరిసర ప్రాంతాల విద్యార్థులువినియోగించుకోవాలని ధారమని గణేష్ ప్రకటించడం జరిగింది. నేడు జరిగే ఉప్పల ఆశ్రమ పాఠశాల కళాశాల ప్రారంభోత్సవంలో పాల్గొనగలరని ఈ సందర్భంగా దారమోని గణేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప్పల వెంకటేష్ సైన్యం సభ్యులు కంఠం రవి,జోగు విష్ణు,పెరుమాళ్ళ కృష్ణ,వికాస్,శేఖర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# నాటు సారాపై ఎక్సైజ్ శాఖ ఉక్కుపాదం

**కల్వకుర్తి ప్రత్యేక డ్రైవ్‌లో భారీగా బెల్లం, పట్టిక స్వాధీనం**
**ఇద్దరిపై కేసు ఏడుగురు బైండోవర్ ఎక్సైజ్ సిఐ వెంకట్ రెడ్డి**

అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)

కల్వకుర్తి,అక్రమ నాటు సారా తయారీ, విక్రయాలను పూర్తిగా అరికట్టేందుకు కల్వకుర్తి ఎక్సైజ్ శాఖ చేపట్టిన ప్రత్యేక డ్రైవ్‌లో పలు గ్రామాల్లో విస్తృత దాడులు నిర్వహించి కీలక విజయాన్ని సాధించింది. తర్నికల్ , రాచూరు తండా, చారగొండ గ్రామాల్లో నిర్వహించిన తనిఖీల్లో అక్రమ మద్యం తయారీకి ఉపయోగిస్తున్న ముడి పదార్థాలను స్వాధీనం చేసుకోవడంతో పాటు నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కేసులు నమోదు చేశారు. తర్నికల్ గ్రామంలో అక్రమంగా నాటు సారా విక్రయిస్తున్న ఇద్దరు వ్యక్తులను గుర్తించిన అధికారులు వారిపై కేసులు నమోదు చేశారు. అక్రమ మద్యం తయారీ, విక్రయాలను నిరోధించేందుకు ముందస్తు చర్యల్లో భాగంగా కల్వకుర్తి తహసీల్దార్ ఇబ్రహీంతో కలిసి ఏడుగురు మహిళలను బైండోవర్ చేసినట్లు అధికారులు తెలిపారు. రాచూరు తండాలో నిర్వహించిన దాడుల్లో నాటు సారా తయారీకి వినియోగించే 180 కిలోల నల్ల బెల్లం, 20 కిలోల పట్టిక స్వాధీనం చేసుకున్నారు. అనంతరం చారగొండ గ్రామంలో జరిగిన తనిఖీల్లో 300 కిలోల బెల్లం, 12 లీటర్ల నాటు సారాను గుర్తించి స్వాధీనం చేసుకుని ధ్వంసం చేశారు. అక్రమ మద్యం తయారీ, రవాణా, విక్రయాలపై భవిష్యత్తులో కూడా ఇలాంటి ప్రత్యేక దాడులు కొనసాగుతాయని ఎక్సైజ్ అధికారులు హెచ్చరించారు. నాటు సారా వంటి అక్రమ మద్యపాన పదార్థాలు ప్రజల




ఆరోగ్యానికి తీవ్ర ముప్పుగా మారుతున్నందున ప్రజలు వాటికి దూరంగా ఉండాలని సూచించారు. ఎక్కడైనా అక్రమ మద్యం తయారీ లేదా విక్రయాలు జరుగుతున్నట్లు సమాచారం ఉంటే వెంటనే అధికారులకు తెలియజేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ దాడుల్లో కల్వకుర్తి ఎక్సైజ్ సీఐ వెంకటరెడ్డి, ఎస్సై అరుణ, ఎస్సై శ్రావణి, ట్రైనీ ఎస్సై చంద్రకిరణ్‌తో పాటు సిబ్బంది ముసేందర్, తేజశ్రీ తదితరులు పాల్గొన్నారు.

# కరాటే ద్వారా ఆత్మస్థైర్యం పెంపొందించుకోవచ్చు

**ముగింపు వేడుకలో పాల్గొన్న ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి**

అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)

వెల్దండ మండలంలోని కొట్ర గ్రామంలో కొన్ని రోజులుగా నిర్వహించిన ఉచిత కరాటే శిక్షణ కార్యక్రమం ముగింపు సమావేశం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి హాజరై విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నేటి యువత ఆత్మరక్షణ విద్యలను నేర్చుకోవడం ఎంతో అవసరమని, కరాటే వంటి మార్షల్ ఆర్ట్స్ విద్యార్థుల్లో క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం, ధైర్యసాహసాలను పెంపొందిస్తాయని అన్నారు. గ్రామీణ ప్రాంతాల విద్యార్థులకు ఉచితంగా శిక్షణ అందించడం అభినందనీయమని, కల్వకుర్తి నియోజకవర్గం మొత్తం ఈ కార్యక్రమని విస్తరించాలని ఆర్థికసాయం అందించడం జరిగింది. ఎన్. కుమార్ మాస్టర్ బ్లాక్ బెల్ట్-5 డాన్,ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ శిక్షణలో పాల్గొన్న విద్యార్థులు తమ ప్రతిభను చాటుతూ కరాటే విన్యాసాలను ప్రదర్శించి అతిథులను ఆకట్టుకున్నారు. అనంతరం ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రశంసా పత్రాలు, మెడల్స్ మరియు బహుమతులు అందజేశారు.

శిక్షకుడు ఎన్. కుమార్ మాస్టర్ మాట్లాడుతూ, గత 12



సంవత్సరాలుగా గోలి శ్రీనివాస్ రెడ్డి సహకారంతో గ్రామీణ విద్యార్థులకు ఉచిత కరాటే శిక్షణ అందిస్తున్నామని, భవిష్యత్తులో మరింత మంది విద్యార్థులను ఈ శిక్షణలో భాగస్వాములను చేయనున్నట్లు తెలిపారు. గ్రామ పెద్దలు, తల్లిదండ్రులు మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థుల శారీరక, మానసిక వికాసానికి ఎంతగానో దోహదపడతాయని పేర్కొన్నారు. కార్యక్రమం విజయవంతం కావడంలో సహకరించిన గ్రామ యువత, తల్లిదండ్రులు మరియు నిర్వాహకులకు అతిథులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వెల్దండ మండల బీఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు పుట్ట రాంరెడ్డి, జిల్లా నాయకులు నాగులు నాయక్, మాజీ వైస్ ఎంపీపీ అనిల్ కుమార్, మాజీ అధ్యక్షులు జోగాయ,మాజీ ఉప సర్పంచ్ జంగ్లీ నిరంజన్,వెంకటయ్య,వార్డు సభ్యులు అశోక్,అంజి మాస్టర్, ప్రవీణ్, బర్కం గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఐక్యతతోనే ఉద్యోగుల హక్కుల సాధన సాధ్యం

**గజ్వేల్‌లో టీఎన్జీవో నియోజకవర్గ శాఖ సర్వసభ్య సమావేశం**

అగ్నిధార న్యూస్ సిద్దిపేట జిల్లా

గజ్వేల్ పట్టణం లో ఉద్యోగుల హక్కుల పరిరక్షణ, సంక్షేమం, సేవా సమస్యల పరిష్కారానికి తెలంగాణ ఎన్జీవో (టీఎన్జీవో) సంఘం నిరంతరం కృషి చేస్తోందని జిల్లా అధ్యక్షుడు గ్యాదరి పరమేశ్వర్ అన్నారు. గజ్వేల్ నియోజకవర్గ టీఎన్జీవో శాఖ ఆధ్వర్యంలో పట్టణంలోని ఐవోసీ కార్యాలయంలో బుధవారం నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వ ఉద్యోగులు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు సంఘం అన్ని స్థాయిల్లో కృషి చేస్తోందన్నారు. ఉద్యోగుల న్యాయమైన డిమాండ్ల సాధనకు సంఘటిత పోరాటమే మార్గమని, ఉద్యోగులంతా ఐక్యంగా ఉంటేనే హక్కుల సాధన సులభమవుతుందని పేర్కొన్నారు. ఉద్యోగుల సేవా నిబంధనలకు సంబంధించిన సమస్యలు, పదోన్నతులు, బదిలీలు, పెండింగ్ బిల్లులు, ఇతర పరిపాలనా అంశాల పరిష్కారంపై సంఘం ప్రత్యేక దృష్టి సారిస్తోందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగుల




సంక్షేమానికి మరింత ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. ఉద్యోగుల సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం సానుకూలంగా స్పందించేలా సంఘం తరఫున నిరంతరం చర్చలు కొనసాగిస్తున్నామని చెప్పారు. ప్రతి ఉద్యోగి సంఘ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొని సంఘాన్ని మరింత బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం సభ్యులతో ముఖాముఖి నిర్వహించి వారి సమస్యలు, సూచనలు తెలుసుకున్నారు. సంఘం భవిష్యత్ కార్యాచరణ, సభ్యత్వ నమోదు, సంక్షేమ కార్యక్రమాలు, ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి చేపట్టాల్సిన చర్యలపై విస్తృతంగా చర్చించారు.

సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి విక్రమ్ రెడ్డి, సురేందర్ రెడ్డి, గజ్వేల్ బాధ్యులు రాజశేఖర్ రెడ్డి, లింగం, ప్రవీణ్, భరత్, శివప్రసాద్, సలహొద్దీన్, నరేష్ చారి, జయకృష్ణ, బాను కుమార్ తదితరులు పాల్గొన్నారు. వివిధ శాఖలకు చెందిన ఉద్యోగులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. కార్యక్రమం అనంతరం సంఘం బలోపేతానికి సభ్యులు పూర్తి సహకారం అందించాలని నాయకులు కోరారు.

## వర్ష కాలంలో ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలి






**వైద్యులతో కలిసి మందులు పంపిణీ చేసిన సర్పంచ్ గుజ్జుల లక్ష్మమ్మ**

అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)

తలకొండ పల్లి మండలంలోని చీపునుంతల గ్రామపంచాయతీ పరిధిలో, కామినేని హాస్పిటల్ ఎల్బీనగర్ వారి సౌజన్యంతో మరియు గ్రామ సర్పంచ్ గుజ్జుల లక్ష్మమ్మ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించడం జరిగింది. గ్రామ ప్రజలు జ్వరం, జలుబు, బీపీ, షుగర్ మరియు కంటికి సంబంధించిన పరీక్షలు ఉచితంగా చేయించుకున్నారు. జ్వరం, జలుబు, బలానికి, నొప్పులకు సంబంధించిన మందులను ఉచితంగా ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా సర్పంచ్ గుజ్జాల లక్ష్మమ్మ మాట్లాడుతూ వర్ష కాలంలో ప్రజలు త్రాగు నీటి విషయం మరియు బోజనాలు చేసే ముందు చేతులు శుభ్రంగా కడుక్కోవాలి అని వాటి తో పాటు పలు జాగ్రత్తలు తీసుకోవాలి అని సర్పంచ్ గుజ్జుల లక్ష్మమ్మ తెలిపారు. గ్రామంలో ఉచిత మెడికల్ క్యాంపు నిర్వహించినందుకు కామినేని హాస్పిటల్ వద్యులకు మరియు వారి సిబ్బందికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు గుజ్జుల మహేష్, మాజీ సర్పంచి బండి రఘుపతి. వార్డు సభ్యులు వంకూరి శ్రీరామ్ గుమ్మడి శారద చినుకుంట్ల అంజన్న గుమ్మడి పెంటయ్య గ్రామ ప్రజలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత



**కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ద్యాప నిఖిల్ రెడ్డి**

అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)

ఊర్కొండ మండలంలోని బాల్య లోక్య తండాకు చెందిన కేతావత్ కిషన్ నాయక్ అనారోగ్యంతో మరణించడం జరిగింది విషయం తెలుసుకున్న మాధారం మాజీ సర్పంచ్, కాంగ్రెస్ మండల పార్టీ వర్కింగ్ మాజీ అధ్యక్షులు ద్యాప నిఖిల్ రెడ్డి మృతుడి కుటుంబానికి కాంగ్రెస్ నాయకుల ద్వారా 5000 అందజేశారు. ఈ కార్యక్రమంలో, సర్పంచ్ కేతావత్ అంజమ్మ హనుమంతు నాయక్ గ్రామ పెద్దలు ఉన్నారు

## ఉప్పల ట్రస్ట్ ద్వారా నిరుపేద కుటుంబ ఇంటి నిర్మాణానికి చేయూత




**బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్**

అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)

వెల్దండ మండలం, అజిలాపూర్ గ్రామానికి చెందిన చరంద్రమ్మ నిరుపేద కుటుంబానికి చెందిన వారు కావడంతో వారు నిర్మించుకున్న ఇంటి నిర్మాణం అసంపూర్తిగా మిగిలిపోవడం తో స్థానిక సర్పంచ్ రమేష్ గౌడ్ ద్వారా ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ ఆధ్వర్యంలో సిమెంట్‌ను అందజేశారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు ట్రస్ట్ చేస్తున్న సేవా కార్యక్రమాలను అభినందించారు. పేద మరియు అవసరమైన కుటుంబాలకు అండగా నిలుస్తూ, గృహ నిర్మాణం పూర్తయ్యేలా సహకరించడం ఆనందంగా ఉందని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సిద్ధగొని రమేష్ గౌడ్, వార్డు నెంబర్ గునుగంటి దణమ్మ మల్లేష్ . కురుపూర్ కుమార్ .బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు. సేవే లక్ష్యం -- ప్రజల సంక్షేమమే ధ్యేయం

## అనాథ పిల్లలకు వరం ఉప్పల విద్యాలయం..

**నేడు తలకొండపల్లిలో గొప్ప ప్రారంభం**

అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)

తలకొండపల్లి మండల కేంద్రంలో ఉప్పల చారి ట్రబుల్ ట్రస్ట్ సహకారంతో ఆరవ తరగతి నుండి ఇంటర్ వరకు హాస్టల్ వసతితో నిర్మిస్తున్న ఉచిత విద్యాలయం నేడు ప్రారంభం కానుంది అని కల్వకుర్తి నియోజకవర్గం లోని అన్ని మండలలోని గ్రామాలకు చెందిన నిరుపేద కుటుంబాల మహిళ విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ మిషన్ భగీరథ రాష్ట్ర వైస్ చైర్మన్ బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఉప్పల వెంకటేష్ తెలిపారు. వివిధ గ్రామాలకు చెందిన నిరుపేద ఆడపిల్లలకు చదువుకోవడానికి ఉప్పల వెంకటేష్ స్వయం సహకారంతో ఫీజులు చెల్లించకుండా తల్లిదండ్రులు లేని పిల్లలు చదువుకోవడానికి స్వయంగా ఈ పాఠశాల నేపథ్యంలో ఏర్పాటు చేయడం జరుగుతుంది ముఖ్యంగా అనాథ పిల్లల కోసం ఏర్పాటు చేయడం ద్వారా మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ కి ధన్యవాదాలు తెలిపారు. వారి సేవలను గుర్తించాలని గ్రామ అభివృద్ధిదే తన లక్ష్యమని సేవా భవంతు అతనికి దేవుని ఆశీర్వాదాలు ఉంటాయని మరి గ్రామ గ్రామంలో పిల్లల తల్లిదండ్రుల అలా ఆశీర్వాదాలు కూడా ఉండాలని సేవలను అందిస్తున్నందుకు ఉప్పల వెంకటేష్ ఉచిత వసతి మరియు ఆరో తరగతి నుండి ఇంటర్ వరకు చదువుకోవచ్చని పిల్లల తల్లిదండ్రులు తెలిపారు

## పెళ్లిళ్ల సీజన్ స్టార్ట్.... వేలాది కళ్యాణాలు...

**హైదరాబాద్ :** అధిక జ్యేష్ఠ మాసం కారణంగా నిలిచిపోయిన శుభకార్యాలకు బ్రేక్ పడింది. నిజ జ్యేష్ఠ శుద్ధ పాడ్యమి తిథి ప్రారంభం కావడంతో, జులై 12వ తేదీ వరకు వరుసగా అత్యంత బలమైన సుముహూర్తాలు ఉన్నాయని ప్రముఖ వేద పండితులు స్పష్టం చేస్తున్నారు. ఈ సుదీర్ఘ విరామం తర్వాత వస్తున్న ముహూర్తాలు కావడంతో ప్రతీ రోజూ ఎంతో ప్రాధాన్యత సంతరించుకుంది. ఈ ముహూర్తాల సీజన్ జూన్ నెల రెండో సగం నుంచి ప్రారంభమై, జులై రెండో వారం వరకు నాన్-స్టాప్‌గా సాగనుంది. వేద పండితుల పంచాంగ గణనం ప్రకారం జూన్ నెలలో అత్యధికంగా ముహూర్తాలు అందుబాటులో ఉన్నాయి. జూన్ 16, 17, 19, 20, 21, 22, 24, 25, 26, 27, 28 తేదీల్లో వరుసగా కల్యాణ ఘడియలు ఉన్నాయి. అలాగే జులై నెల ప్రారంభంలోనూ మంచి రోజులు కుదిరాయి. జులై 1, 6, 7, 9, 10, 11 తేదీల్లో వివాహాలు నిశ్చయించుకోవడానికి, లగ్న పత్రికలు రాసుకోవడానికి అత్యంత అనుకూలమైన రోజులుగా పండితులు

